## కార్తీక శోభ

- శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రం



పుష్కరిణి వద్ద వెలిగించిన లక్ష దీపాలు

శ్రీశైలం, నవంబర్ 27 : శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాస శోభను సంతరించుకున్న శ్రీశైల మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. వరుసగా వారాంతపు సెలవులు, పౌర్ణమి, సోమవారం కలిసిరావడంతో భక్తులు కుటుంబసమేతంగా క్షేత్రానికి చేరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంగాధర మండపం, ఉత్తర మాడవీధి వద్ద దీపాలు వెలిగించుకొని పూజలు చేసుకొన్నారు. అనంతరం భక్తులు స్వామిఅమ్మవార్ల దర్శనాలు ఉచిత దర్శనానికి 3గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి గంట నుంచి రెండు గంటల సమయం పడుతుండగా సుమారు 60 వేల మందికి పైగా ఉభయ దేవాలయాల్లో దర్శనాలు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

### కార్తీక ఆకాశ దీపం..

శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం ఆలయ ప్రధాన ధ్వజస్తంభం వద్ద ఈవో పెద్దిరాజు దంపతుల ఆధ్వర్యంలో ఆకాశ దీప ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభపై ఆవిష్కరించారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 27: పోలింగ్ రోజు పోలింగ్ సజావుగా జరిగేలా సిబ్బంది విధులు నిర్వర్తించాలని కలెక్టర్ శ్రీహర్ష సూచించారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ నిర్వహించిన వీసీలో కలెక్టర్ శ్రీహర్ష పాల్గొన్నారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలన్నారు. పోలింగ్ రోజున కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, కంట్రోల్ రూం ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డీవో రాంచందర్ పాల్గొన్నారు.

### రిసెప్షన్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం దత్త బృందావన్ కళాశాలలోఏర్పాటు చేయనున్న రిసెప్షన్ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కేంద్రంలో అవసరమైన టేబుల్స్, చైర్స్, టెంట్లు, బారికెడ్లు ఇతర అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చర్యలు

- ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, నవంబర్ 27: జిల్లాలో ఈనెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు చేపట్టిన తనిఖీల్లో రూ.2.98కోట్లు స్వాధీనం చేసుకొని గ్రీవియన్స్ కమిటీకి అప్పగించినట్లు చెప్పారు. అదేవిధంగా 2,900 లీటర్ల మద్యం పట్టుకున్నామన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 6 కేంద్ర సాయుధ బలగాల కంపెనీలు జిల్లాకు చేరుకున్నాయని, జిల్లా పోలీసులు 540 మంది, 2 టీఎస్ఎస్పీ ప్లటూన్స్, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 675 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్‌లను 61 రూట్లుగా విభజించడం జరిగిందన్నారు. మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి ఎన్నికలు ముగిసే వరకు 72 గంటల పాటు డ్రైడేగా కలెక్టర్ శ్రీహర్ష ప్రకటించారని, ఆ సమయంలో జిల్లా పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు మద్యం, డబ్బు, ఇతర వస్తువులు సరఫరా చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# అన్నివర్గాల మద్దతు బీఆర్ఎస్‌కే..

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన ఆటో యూనియన్ నాయకులు

నారాయణపేట, నవంబర్ 27: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలంతా పార్టీకి అండగా ఉన్నారని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని 50 మంది ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే అన్ని వర్గాల మద్దుత్తు ఉందన్నారు. అభివృద్ధిని చూసి ఇప్పటికే చాలా మంది ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన ఆటో యూనియన్ నాయకులతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి




# హ్యాట్రిక్ విజయం అందించాలి

- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్
- ధన్వాడలో ఇంటింటి ప్రచారం

ధన్వాడ, నవంబర్ 27: నారాయణ పేట నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కోరారు. సోమవారం ఆయన ధన్వాడ మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మట్లాడుతూ ధన్వాడ మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్ , బస్‌స్టాండ్ , డీగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత ఎస్.ఆర్ రెడ్డిదేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కుల వృత్తుల వారికి చేయుత నిస్తూ, గ్రామాలు, పట్టణాలు, గిరిజన తండాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ కు ఓటేస్తే కష్టాలు తప్పవన్నారు. కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్ చిట్టెం అమరేందర్ రెడ్డి, నాయకులు శివారెడ్డి, కొండారెడ్డి, శివాజీ, పటేల్‌నర్సింహులు, టైలర్ శ్రీనివాస్‌గౌడ్, హుసేనప్ప, నర్సిహులు, గౌని శ్రీనివాసులు, చంద్రప్ప, నవీన్, ఎండి రఫీ, నాసర్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

కోయిల కొండ, నవంబర్ 27:రైతులను నట్టేటట ముంచే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. సోమవారం కోయిల కొండలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అహంకారంలో మాట్లాడుతున్నారని వారి కుటిన బుద్ది ఎన్నికల ముందే బయట పడిందని అన్నారు. రైతులకు 3 గంటల కరేంట్ సరిపోతుందని ,రైతు బంధు అవసరం లేదని రైతులను ముంచే మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ బీసీ వ్యతిరేఖ పార్టీ అని ఎన్నికలో బీసీలు అంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. నారాయణపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పేట సమన్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజయభాస్కర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, మాజీ ఎంపీపీ అర్జుమాన్ ఫాతీమా, మాజి సర్పంచ్ రాజ్ కుమార్, కోఆప్షన్ ఖాజ నాయకులు సయ్యద్ శమీం, నారాయణగౌడ్, రాజు, లక్కిగౌడ్, శ్యామ్, నాజీమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ధన్వాడ లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

# ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి

మరికల్, నవంబర్ 27 : మరికల్ మండల కేంద్రంలో పాటు మండలం లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖా రెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్ అన్నారు. సోమవారం మండలం లోని ఎలిగండ్ల, రాకొండ, మద్వార్, పల్లెగడ్డ, ఇబ్రాహింపట్నం, పుసల్‌పాడ్, పెద్దచింతకుంట, వెంకటాపూర్, గ్రామాల్లో వారు స్థానిక నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో గతంలో ఏ నాయకుడు చేయలేని అభివృద్ధి ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి చేశారన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అశ్యక్షుడు తిరుపతయ్య, యుత్ అధ్యక్షుడు గొల్ల రాజేశ్‌యాదవ్, బీసీ విభాగం అధ్యక్షుడు గాదం మల్లేశ్, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, నాయకులు ప్రకాశ్, హన్మంతు, బ్రహ్మనందరెడ్డి, భీంరెడ్డి, నరహరి, కుర్వ అంజనేయులు, నర్సింహారెడ్డి, చెన్నకేశవులుగౌడ్, కృష్ణయ్య, రాంరెడ్డి, కొండా రెడ్డి, హచ్ శ్రీనివాసులు, రామస్వామి, ఎంపీటీసీ గోపాల్, రామన్‌గౌడ్, సుధకార్‌గౌడ్, ఎల్.రాములు, కస్పే లక్ష్మయ్య వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### పేట పట్టణంలో..

నారాయణపేట టౌన్, నవంబర్ 27: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.రాజేందర్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. సోమవారం పట్టణం లోని 8, 9, 12, 13, 14, 15, 18 తదితర వార్డులలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకు తిరుగుతూ గత 9 ఏళ్ళుగా పట్టణంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్దిని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని ఎన్నికల్లో గెలిపించి అభివృద్దిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగం, నాయకులు వెంకట్రాములు, శివరాం రెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.